www.sphoortipatrika.com APTEL/26/A0542

# స్ఫూర్తి పత్రిక

Voice of Truth

ప్రచురణ : కర్నూలు | సంపాదకుడు : నరసనాయుడు బోయ | సంపుటి : 01 సంచిక :13 | పేజీలు : 04 వెల రూ. 2/- | గురువారం 12-03-2026

PUBLICATION : KURNOOL | EDITOR : NARASANAIDU BOYA | VOLUME : 01 ISSUE : 13 | PAGES : 04 PRICE : 2 | THURSDAY, 12 MARCH 2026

Kurnool Edition | Covering Andhra Pradesh & Telangana |

విలేకరులు కావలెను

స్ఫూర్తి పత్రిక డైలీ పేపర్ నందు

కర్నూలు,నంద్యాల,అనంతపురం, శ్రీ సత్యసాయి, వైయస్సార్ ,తిరుపతి, అన్నమయ్య ,చిత్తూరు ,జిల్లాలలో పనిచేసేందుకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నియోజకవర్గ ఇన్చార్జీలు మండల రిపోర్టర్స్ కావలెను.

స్ఫూర్తి పత్రిక Voice of Truth

గతంలో పత్రికా రంగంలో పనిచేసిన అనుభవం వార్తలు చక్కగా రాయగలిగే నైపుణ్యం గల వారికి అవకాశం కలదు.

ఎటువంటి యాడ్స్ టార్గెట్లు లేదు. కొత్త వారికి అవకాశం కలదు.

ఆసక్తి గలవారు సంప్రదించండి : 8179446036,7794947413.

## నా పార్టీకి నేనేంటో తెలుసు.. అన్నీ అబద్ధపు ప్రచారాలే



- తిరుమల పరకామణి చోరీ కేసుపై బీజేపీ అధికార ప్రతినిధి భాను ప్రకాశ్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.
- టీటీడీపై జరుగుతున్న ఆరోపణలు, హుండీ కానుకలపై కుట్రలను ఆయన తీవ్రంగా ఖండించారు.
- పరకామణిలో 2025 జనవరిలో జరిగిన చోరీ చేసిన కాంట్రాక్ట్ ఉద్యోగిని అప్పుడే అరెస్టు చేసి, కేసులు నమోదు చేసి, బంగారం రికవరీ కూడా చేశారని భాను ప్రకాశ్ రెడ్డి స్పష్టం చేశారు.

తిరుమల పరకామణి చోరీ కేసుపై బీజేపీ అధికార ప్రతినిధి భాను ప్రకాశ్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ..టీటీడీపై జరుగుతున్న ఆరోపణలు, మిగతా 2లో

## వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్‌పై చీటింగ్ కేసు: చర్చి ట్రస్ట్ పేరుతో రూ. 25 లక్షల మోసం



- చర్చి ట్రస్ట్ రెన్యువల్ కోసం రూ. 25 లక్షలు తీసుకున్న నందిగం సురేశ్
- డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగితే బెదిరించారంటూ ట్రస్ట్ సభ్యుడి ఫిర్యాదు
- కేసు నమోదు చేసిన విజయవాడ, సూర్యారావుపేట పోలీసులు

వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్ మరోసారి చట్టపరమైన చిక్కుల్లో చిక్కుకున్నారు. చర్చి ట్రస్ట్ పునరుద్ధరణ పేరుతో భారీ మొత్తంలో డబ్బు తీసుకుని మోసం చేశారనే ఆరోపణలపై విజయవాడలోని సూర్యారావుపేట పోలీసులు ఆయనపై చీటింగ్ కేసు నమోదు చేశారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.కేసు వివరాల్లోకి వెళితే, కాకినాడకు మిగతా 2లో

## రైతులు, లబ్ధిదారులకు ప్రభుత్వం

# ఉగాది కానుకలు

### విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులు

### పారిశ్రామికాభివృద్ధి - ఇన్నోవేషన్

- ప్రభుత్వం పని చేసేది బిలియనీర్ల కోసం కాదు
- అధికారులు, ప్రభుత్వం, ప్రజల మధ్య స్పష్టత సమన్వయం లేకుంటే అనుకున్న ఫలితాలు రావని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.
- సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత 20 నెలల కాలంలో సమష్టి కృషితో ఒక నూతన రాజకీయ, పాలనా సంస్కృతికి శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు.
- అభివృద్ధి-సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. మార్చి 13న అన్నదాత సుఖీభవ నిధులను విడుదల చేస్తామని తెలిపారు.
- అమరావతి చెట్లు, పూలతో రమణీయంగా ఉందన్న ముఖ్యమంత్రి
- పాలనలో సాంకేతికతను మరింత తీసుకువచ్చేలా కార్యాచరణ ఉండాలన్న ముఖ్యమంత్రి
- ప్రభుత్వం పేదల అభ్యున్నతి కోసం పని చేస్తుందన్న చంద్రబాబునాయుడు




ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. 6వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్సులో ముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతి ప్రాంతంలో రోడ్లకు ఇరువైపులా చెట్లు, పూలతో రహదారులు అత్యంత రమణీయంగా ఉన్నాయని, ఇతర ప్రాంతాల్లో కూడా అందంగా మార్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మన ప్రభుత్వం పనిచేసేది బిలియనీర్లు, ట్రిలియనీర్ల కోసం కాదనే విషయం అందరూ గుర్తుంచుకోవాలని మిగతా 2లో

## పాడి ఉత్పత్తులు ఇతర

# రాష్ట్రాల్లో విక్రయించవచ్చు

### అది ఫేక్ ప్రచారం... వాటిని నమ్మొద్దు

- దేవాలయాల విధ్వంసంపై వైసీపీ ఫేక్ ప్రచారం చేస్తోందన్న మంత్రి లోకేశ్
- కసాపురం ఆలయ పునర్నిర్మాణ వీడియోలతో తప్పుడు ని ప్రచారం చేస్తున్నారని ఫైర్
- ఆగమ సలహాదారుల ప్రకారమే పాత ఆలయాన్ని తొలగించామని వెల్లడి
- వైసీపీ పేటియం బ్యాచ్ మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరిక



పాడి ఉత్పత్తులను ఇతర రాష్ట్రాల్లోనూ విక్రయించుకోవచ్చని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. మిగతా 2లో

## నిరుపయోగంగా పర్యాటక శాఖ బస్సులను ఉంచొద్దు



ఆయా రాష్ట్రాల విధానాల అధ్యయనం

టూరిజం బస్సుల వివరాలపై మంత్రి ఫైర్

రాష్ట్ర పర్యాటక రంగాన్ని దేశంలోనే మేటిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు.

రాష్ట్ర పర్యాటక రంగాన్ని దేశంలోనే మేటిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. హిమాయత్ నగర్ లోని మిగతా 2లో

## ఏపీ పర్యాటక రంగంలో సరికొత్త శకం..

# ఏఐ హబ్‌గా ఆంధ్రప్రదేశ్

### అద్భుతమైన డిజిటల్ పర్యాటక అనుభూతులు

- యువతకు ఉపాధి ని - 'క్రియేటర్ ఎకానమీ'కి ఊతం
- గ్లోబల్ లీడర్‌గా ఆంధ్రప్రదేశ్..ప్రపంచ వేదికపై ఆంధ్రప్రదేశ్ వారసత్వం
- సాంస్కృతిక పర్యాటకానికి సరికొత్త రూపు..ఏరోస్ ఇన్నోవేషన్‌తో 'కల్చరల్ ఏఐ' భాగస్వామ్యం
- ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా నిలపడమే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమన్న మంత్రి కందుల దుర్గేష్



2లో

ప్రపంచంలోనే మొట్టమొదటి 'లార్జ్ కల్చరల్ మోడల్స్' ఎకోసిస్టమ్ ఏర్పాటుపై ముంబయి లో జరుగుతున్న 24వ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అమ్యూజ్‌మెంట్ పార్క్స్ అండ్ ఇండస్ట్రీస్ ఎక్స్‌పోలో రెండో రోజు మిగతా 2లో

## నియామకంలో తన ప్రమేయం ఉండాల్సిందే



- ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌గా మొజ్తబా ఖమేనీ నియామకం
- ఈ నిర్ణయంపై తీవ్రంగా స్పందించిన డొనాల్డ్ ట్రంప్
- "అతను ప్రశాంతంగా జీవించలేడు" అంటూ ఘాటు హెచ్చరిక

అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి తారస్థాయికి చేరాయి. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌గా ఎంపికైన మొజ్తబా ఖమేనీని లక్ష్యంగా చేసుకుని అమెరికా అధ్యక్షుడు మిగతా 2లో

## ఇరాన్‌పై అమెరికా యుద్ధంతో ప్రయోజనం పొందుతున్న దేశం రష్యా



- పశ్చిమాసియా ఉద్రిక్తతల వల్ల ప్రపంచంలో ఇంధన ధరలు భారీగా పెరుగుతున్నాయన్న అధ్యక్షుడు
- ఈ యుద్ధం వల్ల గెలిచిన వారెవరైనా ఉన్నారా అంటే అది రష్యా మాత్రమేనని వ్యాఖ్య
- బ్రస్సెల్స్‌లో ఈయూ రాయబారుల సమావేశంలో ఈయూ అధ్యక్షుడు

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం వల్ల ప్రయోజనం పొందుతున్న ఏకైక దేశం రష్యా అని యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియా కోస్టా అన్నారు. పశ్చిమాసియా మిగతా 2లో

## గల్ఫ్ ఫ్యూచర్ డిసైడ్ చేసేది మీరు కాదు.. మేమే: ఇరాన్



- యుద్ధానికి సంబంధించి ఇరాన్ ఎక్కడా తగ్గడం లేదు. ఇరాన్ ప్రధానమైన నేవీ, ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్‌లతో పాటు కీలకమైన స్థావరాలను నాశనం చేశామని, యుద్ధం ముగింపు ఒక్కటే మిగిలి ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒకవైపు ప్రకటనలపై ప్రకటనలు చేస్తుంటే.. ఇరాన్ మాత్రం అందుకు ధీటుగా బదులిస్తోంది.

యుద్ధానికి సంబంధించి ఇరాన్ ఎక్కడా తగ్గడం లేదు. ఇరాన్ ప్రధానమైన నేవీ, ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్‌లతో పాటు కీలకమైన స్థావరాలను నాశనం చేశామని, మిగతా 2లో

## ఏపీ ప్రజలు ఆందోళన చెందొద్దు... మన వద్ద గ్యాస్ కొరత లేదు



- భారత్ పై పశ్చిమాసియా ఉద్రిక్తతల ప్రభావం
- రాష్ట్రంలో ఎల్పీజీ గ్యాస్ కొరత లేదన్న మంత్రి నాదెండ్ల
- బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలని అధికారులకు ఆదేశం
- కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలని హెచ్చరిక
- గృహ అవసరాలకే తొలి ప్రాధాన్యత ఇస్తామని స్పష్టీకరణ

రాష్ట్రంలో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల కొరత లేదని, ప్రజలు అనవసరంగా ఆందోళన చెందవద్దని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. గృహ, వాణిజ్య అవసరాలకు సరిపడా గ్యాస్ నిల్వలు అందుబాటులో ఉన్నాయని, మిగతా 2లో

## చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో

# ఆర్థిక విధ్వంసం

### ఆర్థిక గణాంకాలతో విరుచుకుపడ్డ జగన్

### రూ. 20 వేల కోట్ల అప్పుల మాయాజాలం

- విచ్చలవిడి దోపిడీ – విశాఖ భూదోపిడీయే నిదర్శనం
- రాష్ట్రాన్ని చంద్రబాబు అప్పుల ఊబిలోకి నెట్టారు: జగన్
- బడ్జెట్‌లో అన్నీ మోసపూరిత అంకెలే ఉన్నాయన్న జగన్
- తాము ఐదేళ్లలో చేసిన అప్పుల కంటే రెండేళ్లలో చంద్రబాబు ఎక్కువ చేశారని ఆరోపణ
- ట్రెజరీలో మినిమం బ్యాలెన్స్ కూడా ఉండటం లేదని విమర్శ
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక ఆర్థిక వ్యవస్థ పూర్తిగా చిన్నాభిన్నమైందని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విమర్శించారు.
- రాష్ట్రంలో ఆదాయం తగ్గి, అప్పులు అమాంతం పెరిగాయని, దీనికి కాగ్ నివేదికే సాక్ష్యమని పేర్కొన్నారు.




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక ఆర్థిక వ్యవస్థ పూర్తిగా చిన్నాభిన్నమైందని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విమర్శించారు.బుధవారం తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆదాయం తగ్గి, అప్పులు అమాంతం పెరిగాయని, దీనికి కాగ్ నివేదికే సాక్ష్యమని పేర్కొన్నారు. మిగతా 2లో

## పానిక్ హార్వెస్టింగ్ చేయొద్దు.. రొయ్యల రైతులకు మంత్రి సూచన



- వైసీపీది తప్పుడు ప్రచారం: అచ్చెన్న
- మధ్యప్రాచ్యం దేశాల్లో ఉద్రిక్తతలు, గల్ఫ్ ప్రాంతంలో ఏర్పడిన పరిస్థితులపై ఆక్వా రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.
- ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ సభ్యులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

మధ్యప్రాచ్యం దేశాల్లో ఉద్రిక్తతలు, గల్ఫ్ ప్రాంతంలో ఏర్పడిన పరిస్థితులపై ఆక్వా రైతులు ఆందోళన మిగతా 2లో

# హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ వేగవంతం చేయాలి

**- హోళగుంద మండలంలో డీఎంహెచ్‌ఓ పర్యవేక్షణ**

**- బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ టీకా అందిస్తున్న ప్రభుత్వం**





**హోళగుంద, మార్చి 11 (స్ఫూర్తి పత్రిక):** మహిళల్లో గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్‌ను నివారించేందుకు ప్రభుత్వం చేపట్టిన హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఎల్. భాస్కర్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ సత్యవతి మండల వైద్యాధికారులను ఆదేశించారు.బుధవారం హోళగుంద ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు మండల పరిధిలోని గజ్జహళ్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వారు సందర్శించి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో సమావేశమై వ్యాక్సిన్ పంపిణీ విధానం, నమోదు ప్రక్రియ మరియు అవగాహన కార్యక్రమాలపై వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మహిళల్లో గర్భాశయ క్యాన్సర్‌ను నివారించేందుకు దేశవ్యాప్తంగా ప్రభుత్వం హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 14 సంవత్సరాలు పూర్తి చేసిన బాలికలకు హెచ్‌పీవీ టీకాను ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ టీకా గర్భాశయ క్యాన్సర్‌కు కారణమయ్యే ప్రధాన వైరస్‌ల నుంచి రక్షణ కల్పిస్తుందని తెలిపారు. ఒక్క డోసు వ్యాక్సిన్ అందించడం ద్వారా బాలికలకు దీర్ఘకాలిక రక్షణ లభిస్తుందని వివరించారు. ఈ నేపథ్యంలో అర్హులైన ప్రతి బాలికకు తప్పకుండా టీకా అందేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు.అనంతరం హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ప్రాముఖ్యతపై బాలికలకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. వ్యాక్సిన్‌పై ఉన్న అపోహలను తొలగిస్తూ ఆరోగ్య పరిరక్షణలో టీకా ఎంత ముఖ్యమో వివరించారు.హోళగుంద, గజ్జహళ్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఇప్పటివరకు 32 మంది బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందించినట్లు వైద్యాధికారులు తెలిపారు. అర్హులైన మరిన్ని బాలికలకు టీకాలు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హోళగుంద పీహెచ్సీ వైద్యురాలు బిందు మాధవి, గజ్జహళ్లి పీహెచ్సీ వైద్యుడు న్యూటన్, స్టాఫ్ నర్స్ రత్నమ్మ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# శీర్షిక: ప్రకృతి గర్భగుడి



మన హృదయం ప్రకృతి గర్భగుడిగా మారిన వేళ,
వర్షపు చినుకులు అభిషేకాలై జలజలా కురిశాయి.
గాలుల సున్నిత నాదం మంత్రోచ్ఛారణై పలికిన వేళ,
పక్షుల గానధారలు ఘంటానాదాలై మార్మోగాయి.
భూమి ఒడిలో మొలిచిన ప్రతి పచ్చ మొగ్గ,
దైవసాన్నిధ్యపు మౌన ప్రతిమగా నిలిచింది.
సూర్యకిరణాలు హారతులై వెలుగులు చిందించగా,
చంద్రకాంతి కరుణా ప్రసాదంలా జాలువారింది.
కానీ మనిషి మనసులో మొలిచిన స్వార్థపు ముళ్లు
ఆ ప్రకృతి గర్భగుడిని గాయపరిచాయి.
అసూయ అనే అగ్నికణం ఎగసి పడిన వేళ
హృదయ పవిత్రత బూడిదగా మారింది.
అహంకారం అనే అంధకారం కమ్ముకున్నప్పుడు
ఆత్మదీపం మసకబారింది.
ద్వేషం అనే విషగాలి వీచిన క్షణంలో
జీవన వనమే వాడిపోయింది.
అడవులను నరికిన కత్తుల ధ్వని
మనిషి ఊపిరినే మూలం నుంచి కోసేసింది.
పక్షుల గానాలు నిశ్శబ్దంలో కలిసిపోతూ
ప్రకృతి ఆలయం శూన్యంగా మారింది.
మన హృదయం మళ్లీ పవిత్రమైతేనే
ప్రకృతి గర్భగుడి తిరిగి వెలుగుతుంది.
మన ప్రేమే హారతి, మన కరుణే పూజగా మారితే
ఈ భూమి మళ్లీ దైవాలయంగా వికసిస్తుంది.
పకృతిని కాపాడాలని కోరుకుంటూ...

శ్రీమతి మంజుల పత్తిపాటి (కవయిత్రి).
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణ రాష్ట్రం
చరవాణి 9347042218

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

## ఎస్సై దిలీప్ కుమార్ గురజాల






**- ఆడపిల్లల భద్రత మనందరి బాధ్యత అని పిలుపు**

**- బాల్య వివాహాల దుష్పరిణామాలపై వివరణ**

**హోళగుంద, మార్చి 11 (స్ఫూర్తి పత్రిక):** బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, అలాంటి ఘటనలను సమాజం మొత్తం కలిసి అరికట్టాల్సిన అవసరం ఉందని హోళగుంద ఎస్సై దిలీప్ కుమార్ గురజాల అన్నారు. హోళగుంద మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో ఎంవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నియంత్రణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హోళగుంద ఎస్సై దిలీప్ కుమార్ గురజాల హాజరయ్యారు. ర్యాలీ ద్వారా గ్రామ ప్రజలకు బాల్య వివాహాల వల్ల కలిగే సమస్యలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బాల్య వివాహ నిషేధ చట్టం--2006 ప్రకారం అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాల వయస్సు పూర్తి కాకుండా వివాహం జరిపించడం నేరమని తెలిపారు. చట్టాన్ని అతిక్రమించి బాల్య వివాహాలను నిర్వహించిన తల్లిదండ్రులు, నిర్వాహకులు మరియు ప్రోత్సహించినవారు కూడా శిక్షార్హులవుతారని హెచ్చరించారు.బాల్య వివాహాల వల్ల చిన్న వయస్సులోనే కుటుంబ బాధ్యతలు మోసే పరిస్థితి ఏర్పడుతుందని, దాని వల్ల అనేక సామాజిక సమస్యలు తలెత్తే అవకాశముందని చెప్పారు. చిన్న వయసులో గర్భధారణలు ఎక్కువగా జరగడం, మాతృ మరణాలు మరియు శిశు మరణాలు పెరగడం వంటి సమస్యలు కూడా తలెత్తవచ్చని తెలిపారు.అదేవిధంగా బాల్య వివాహాలు బాలికల శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని వివరించారు. ఆడపిల్లల భద్రత, విద్య మరియు భవిష్యత్తు కోసం బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంవీ ఫౌండేషన్ మండల కోఆర్డినేటర్ సేవా నాయక్, క్లస్టర్ ఆర్గనైజర్లు భారతి, శేఖన్న, మల్లేశ్వరి, విజయ్, ఎల్లార్తి ఉన్నత పాఠశాల హెచ్ఎం మధుసూధన్, ఉపాధ్యాయులు వెంకటేష్, ధనుంజయ, కానిస్టేబుల్ సంజీవ్, నాయకులు ఎస్.కె. గిరి, అంగన్వాడీ టీచర్లు లేపాక్షి, ఇందిరమ్మ, ఆశా వర్కర్ మహేశ్వరి మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత

- పెద్దహ్యాట గ్రామంలో చెత్త బుట్టల పంపిణీ
- తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా వేయాలని సూచనలు
- పంచాయతీ కార్యదర్శి నాగరాజు, యువ నాయకుడు బి.కే. వీరేష్ పిలుపు
- గ్రామ పరిశుభ్రతకు ప్రజల సహకారం అవసరం



**హోళగుంద, మార్చి 11 (స్ఫూర్తి పత్రిక):** గ్రామంలోని ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిశుభ్రమైన వాతావరణం ఆరోగ్యానికి ఎంతో అవసరమని పెద్దహ్యాట గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజు, టిడిపి యువ నాయకుడు బి.కే. వీరేష్ పేర్కొన్నారు.గ్రామంలో పరిశుభ్రతను ప్రోత్సహించేందుకు చెత్త సేకరణ బుట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు తడి చెత్త, పొడి చెత్తలను వేర్వేరుగా వేయాలని సూచించారు. గ్రామంలో అందించిన చెత్త బుట్టల్లో చెత్తను వేసి, పంచాయతీ చెత్త సేకరణ వాహనానికి అప్పగించాలని తెలిపారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అనేక రకాల వ్యాధులను నివారించవచ్చని, గ్రామ పరిశుభ్రతలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొనాలని సూచించారు. గ్రామపంచాయతీ చేపడుతున్న పరిశుభ్రత కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా దాదాపు 200 చెత్త బుట్టలను గ్రామ ప్రజలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. పరిశుభ్రమైన గ్రామం నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రాము, కురువ అడివప్ప, కృష్ణ, ఎల్లప్ప, టిడిపి నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాచానూరులో భక్తి శ్రద్ధల మధ్య ఊరి దేవర మహోత్సవ వేడుకలు





**భక్తుల కోలాహలంతో ఆధ్యాత్మిక వేడుక**

**ముఖ్య అతిథులుగా హాజరైన వైకుంటం జ్యోతి గోవింద్ గౌడ్**

**(స్ఫూర్తి పత్రిక): మార్చి 11 : హొళగుంద :** హాలహర్వి మండల పరిధిలోని మాచనూరు గ్రామంలో గ్రామ దేవత ఊరి దేవర మహోత్సవం భక్తి శ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా జరిగింది. గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వైకుంతంజ్యోతి మరియు టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన అతిథులకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వైకుంతంజ్యోతి, గోవింద్ గౌడ్‌లు గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. ఆలయం ప్రాంగణంలో భక్తుల సందడి నెలకొని, సంప్రదాయ కార్యక్రమాలతో ఉత్సవం భక్తి పరవశంగా కొనసాగింది.ఈ సందర్భంగా వైకుంతంజ్యోతి మాట్లాడుతూ గ్రామ దేవత ఆశీస్సులతో ఆలూరు నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. గ్రామీణ సంప్రదాయాలను, ఆచారాలను కాపాడుకుంటూ ఇలాంటి ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.ఉత్సవాల అనంతరం ఆమె గ్రామస్తులతో ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామ సమస్యలను కూడా తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామమంతా భక్తుల రద్దీతో కళకళలాడుతూ ఎటు చూసినా ఆధ్యాత్మిక శోభతో పండుగ వాతావరణం నెలకొంది.

# చెర్లోపల్లి గ్రామంలో జరిగే ఆలయ ప్రతిష్ట కార్యక్రమానికి ఆహ్వానం

**(స్ఫూర్తి పత్రిక):మార్చి 11 : క్రైమ్ నంద్యాల. :** నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండలం చెర్లోపల్లి గ్రామంలో శ్రీ గణపతి ఉమా భోగ మల్లేశ్వర స్వామి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి శ్రీ సీతారామ లక్ష్మణ హనుమంత స్వామి నవగ్రహాలు మరియు ధ్వజస్తంభాల ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు ఈ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు మార్చి 31 నుండి ఏప్రిల్ రెండవ తేదీ వరకు మూడు రోజుల పాటు వైభవంగా జరగనున్నాయి ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు హైవే పక్కన రెడ్డి మరియు అవుకు మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రుద్రశనారెడ్డి గారి ఆధ్వర్యంలో చెర్లోపల్లె గ్రామ పెద్దలు కలిసి డోంట్ డి.ఎస్.పి శ్రీనివాసులు గారిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. వీరి ఆహ్వానం మేరకు డోన్. డి.ఎస్.పి గారు ఈ కార్యక్రమానికి కచ్చితంగా వస్తామని తెలియజేశారని అవుట్ మండల టిడిపి మండల అధ్యక్షులు ఉగ్రసేనారెడ్డి గారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో చెర్లోపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# హెచ్‌పీవీ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

**కావలి(స్ఫూర్తి పత్రిక): మార్చి 11:**క్యాన్సర్ మహమ్మారి నుంచి భవిష్యత్ తరాలను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు.కావలి పట్టణంలోని రాజీవ్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో సర్వైకల్ క్యాన్సర్ నివారణకు సంబంధించిన హెచ్‌పీవీ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారెడ్డి మాట్లాడుతూ 14 సంవత్సరాలు పూర్తి చేసి 15 సంవత్సరాలలోపు ఉన్న బాలికలకు మాత్రమే ఈ వ్యాక్సిన్ ఉచితంగా అందజేయబడుతుందని తెలిపారు.సర్వైకల్ క్యాన్సర్ నివారణ కోసం ఒక్కొక్క వ్యాక్సిన్‌పై రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.4,000 వరకు ఖర్చు చేస్తోందని వెల్లడించారు.ప్రతి ఆడబిడ్డ భవిష్యత్తు సురక్షితంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని పేర్కొన్నారు.ఇటీవలి కాలంలో జీవనశైలిలో మార్పులు కలుషిత ఆహారం,గాలి,నీరు,శరీర రోగనిరోధక శక్తి తగ్గుదల వంటి కారణాలతో కొత్త కొత్త వ్యాధులు పెరుగుతున్నాయని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. ఒకప్పుడు అరుదుగా కనిపించిన హార్ట్ స్ట్రోక్‌లు,బ్రెయిన్ స్ట్రోక్‌లు, వైరల్ వ్యాధులు ఇప్పుడు సాధారణమయ్యాయని పేర్కొన్నారు.కరోనా వంటి మహమ్మారి ప్రపంచాన్ని అతలాకుతలం చేసిందని గుర్తు చేశారు.ప్రస్తుతం క్యాన్సర్ కేసులు కూడా పెరుగుతున్నాయని, ముఖ్యంగా మహిళల్లో సర్వైకల్ క్యాన్సర్ అధికంగా కనిపిస్తోందని అన్నారు.నోటి క్యాన్సర్,గొంతు క్యాన్సర్,రొమ్ము క్యాన్సర్,ప్రోస్టేట్ క్యాన్సర్ వంటి అనేక రకాల క్యాన్సర్లు వైద్యరంగంలో నమోదవుతున్నాయని వివరించారు.దాదాపు 500 రకాల క్యాన్సర్లు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారని పేర్కొన్నారు. సర్వైకల్ క్యాన్సర్ ప్రధానంగా మహిళల గర్భాశయాన్ని ప్రభావితం చేస్తుందని, భవిష్యత్తులో తల్లితనానికి ఇబ్బందులు కలిగించే ప్రమాదం ఉందని తెలిపారు.ఆడబిడ్డల ఆరోగ్యం కాపాడడం సమాజ బాధ్యత అని చెప్పారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల మేరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాయని వివరించారు. కావలి పట్టణంలోని అన్ని అర్బన్ హెల్త్ సెంటర్ లలో గ్రామీణ ప్రాంతాల ఆరోగ్య కేంద్రాలు, ఏరియా హాస్పిటల్స్,సీహెచ్సీల లో ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉందని తెలిపారు.అర్హత ఉన్న ప్రతి బాలిక తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్ వేయించుకోవాలని పిలుపునిచ్చారు .తల్లిదండ్రులు మాత్రమే కాకుండా విద్యార్థులు కూడా ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.పాఠ్యపుస్తకాలతో పాటు జీవన నైపుణ్యాలపై కూడా అవగాహన అవసరమని చెప్పారు.ఈ కార్యక్రమాన్ని యజ్ఞంలా తీసుకుని ప్రతి ఆడబిడ్డ భవిష్యత్తు రక్షణగా ఉండేలా చేయాలని కోరారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని కావలి నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం చేసి ప్రతి అర్హత కలిగిన బాలిక వ్యాక్సిన్ పొందేలా తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్‌ఓ బ్రిజిత,అర్బన్ సెంటర్ వైద్యులు డాక్టర్ వివి మేఘనాథ్ చౌదరి,టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు,పలువురు వైద్యాధికారులు ,ప్రజాప్రతినిధులు, స్థానిక టీడీపీ,జనసేన నాయకులు, బాలికలు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ మహమ్మారి నుంచి భవిష్యత్ తరాలను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత





# నేడు వైయస్సార్సీపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం

నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలి

వైఎస్ఆర్సీపీ మండల అధ్యక్షులు : అట్లా గోపాల్ రెడ్డి.



**తుగ్గలి (స్ఫూర్తి పత్రిక): మార్చి 11 :** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయుడు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్సీపి పార్టీని స్థాపించి మార్చి 12 తేదీ నాటికి 15 సంవత్సరాలు పూర్తిచేసుకుని,16వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సంద ర్భంగా గురువారం (తేదీ 12.03.2026) ఉదయం 9.30 గంటలకు తుగ్గలి లో మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ తమ్మారెడ్డి నివాస గృహంలో పార్టీ ఆవిర్భావం దినోత్సవ వేడుకలను వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు సమక్షంలో నిర్వహించడం జరుగుతున్న తరుణంలో వైఎస్ఆర్సీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు మండలంలోని వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు,కార్యకర్తలు, సర్పంచులు,ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తుగ్గలి మండల వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు అట్లా గోపాల్ రెడ్డి తెలియజేశారు.

## రక్తంలో షుగర్ వేగంగా పెరుగుతుందా అయితే వీటిని తినండి



రక్తంలో చక్కెర పెరుగుదల అనేది ఒక తీవ్రమైన ఆరోగ్య సమస్య. ఇది మధుమేహం వంటి అనేక తీవ్రమైన వ్యాధులకు కారణమవుతుంది. మీ రక్తంలో చక్కెర వేగంగా పెరుగుతుంటే సరైన ఆహారపు అలవాట్లు (Foods For Diabetics), ఆరోగ్యకరమైన జీవనశైలి ద్వారా దీనిని చాలా వరకు నియంత్రించవచ్చు.కొన్ని ఆహారాలు రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడతాయి. మీరు మీ బ్లడ్ షుగర్‌ని నియంత్రించుకోవాలనుకుంటే ఈ ఆర్టికల్ చదవాల్సిందే.పప్పులు- బీన్స్ పప్పులు- బీన్స్ లో ప్రోటీన్, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఈ రెండు పోషకాలు రక్తంలో చక్కెరను నెమ్మదిగా పెంచడానికి అనుమతిస్తాయి. ఇది కాకుండా పప్పులు, బీన్స్ తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటాయి. అంటే అవి మీ రక్తంలో చక్కెర స్థాయిని అకస్మాత్తుగా పెరగనివ్వవు.పచ్చని ఆకు కూరలు పచ్చని ఆకు కూరల్లో విటమిన్లు, ఖనిజాలు, పీచు సమృద్ధిగా ఉంటాయి. ఈ కూరగాయలు రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడతాయి. మీ శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి.విదేశీయులకు పిల్లల దత్తతపై చైనా సంచలన నిర్ణయంఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు అధికంగా ఉండే ఆహారం చేపలు, వాల్‌నట్‌లు, చియా గింజలు వంటి ఆహారాలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు పుష్కలంగా ఉంటాయి. ఈ కొవ్వు ఆమ్లాలు ఇన్సులిన్ నిరోధకతను తగ్గించడంలో, రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడతాయి.ఫైబర్ అధికంగా ఉండే పండ్లు ఆపిల్, పియర్, బెర్రీస్ వంటి పండ్లలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. రక్తంలో చక్కెరను నియంత్రించడంలో ఈ పండ్లు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఫైబర్ మీ శరీరం చక్కెరను నెమ్మదిగా గ్రహించడంలో సహాయపడుతుంది. తద్వారా రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగవు.పెరుగుజి పెరుగులో ప్రోటీన్లు, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఈ రెండు పోషకాలు రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడతాయి. అంతేకాకుండా పెరుగులో ఉండే ప్రోబయోటిక్స్ మీ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో కూడా సహాయపడతాయి.

## ఎలక్ట్రిక్ సన్‌రూఫ్‌తో అదిరిపోతున్న కొత్త వేరియంట్




హ్యుందాయ్ మోటార్ ఇండియా తమ అప్‌డేట్ చేసిన 'వెన్యూ ఈప్లస్' వేరియంట్‌ను భారత మార్కెట్‌లో విడుదల చేసింది. దీని ధర రూ.8.23 ??లక్షలతో ప్రారంభమవుతుంది. కొత్త వేరియంట్ జోడింపుతో ఈ లైనప్‌లోమొత్తం వెన్యూ వేరియంట్‌ల సంఖ్య పదికి చేరింది.'వెన్యూ ఈప్లస్' మోడల్‌ను ఎలక్ట్రిక్ సన్‌రూఫ్, డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ ప్యానెల్, అడ్జస్టబుల్ ఫ్రంట్, రియర్ హెడ్‌రెస్ట్ వంటి సరికొత్త ఫీచర్లతో అప్‌డేట్ చేశారు. ఇక కార్ ఇంటీరియర్ విషయానికి వస్తే 60:40 స్ప్లిట్ వెనుక సీట్లు, వీటికి టూస్టెప్ రిక్లైన్ ఫంక్షన్ ఇచ్చారు. ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు ప్రయాణికులకు భద్రత కల్పిస్తాయి. డే అండ్ నైట్ అడ్జస్టబుల్ ఇన్‌సైడ్ రియర్ వ్యూ మిర్రర్, ప్యాసింజర్లు అందరికీ త్రీ-పాయింట్ సీట్ బెల్ట్, ఈఎస్‌సీ, హిల్ స్టార్ట్ అసిస్ట్ కంట్రోల్ వంటి ఫీచర్లు కూడా ఉన్నాయి.ఇక ఇంజిన్ గురించి చెప్పుకోవాలంటే 'వెన్యూ ఈప్లస్' 1.2-లీటర్ ఎన్ఏ పెట్రోల్ ఇంజన్‌తో ఐదు-స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్‌తో వస్తుంది. ఇంజిన్ కాన్ఫిగరేషన్ విషయానికి వస్తే.. 82 బీహెచ్‌పీ, 114 ఎన్ఎం గరిష్ఠ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. హ్యుందాయ్ వెన్యూలో ఇప్పటికే ఈ, ఎస్, ఎస్ ప్లస్, ఎస్ ఎగ్జిక్యూటివ్, ఎస్ ప్లస్, ఎస్ఎక్స్, నైట్ ఎడిషన్, ఎస్ఎక్స్ వేరియంట్లు ఉన్నాయి. కొత్త ఈప్లస్ మోడల్ కావాలంటే 'వెన్యూ ఈ' వేరియంట్‌పై రూ. 29,000 అదనంగా ఖర్చవుతుంది.

## ఇదెక్కడి అరాచకం బ్రో సామ్‌సంగ్ నుంచి
## బడ్జెట్ కిల్లర్ మార్కెట్ షేక్ అవ్వడం పక్కా




టెక్ దిగ్గజ కంపెనీ సామ్‌సంగ్ మార్కెట్‌లో ప్రకంపనలు సృష్టిస్తోంది. వరుసగా గ్యాడ్జెట్లను తీసుకొస్తూ హాట్ టాపిక్‌గా మారుతుంది.కంపెనీ తాజాగా బడ్జెట్ ఫ్లాగ్‌షిప్ ఫోన్ త్వరలో మార్కెట్లో విడుదల చేయబోతోంది. ఫోన్ లాంచ్ చేయడానికి ముందు దాని రెండర్‌లు లీక్ అయ్యాయి. ఇవి ఫోన్ హై క్వాలిటీ గల రెండర్‌లు అని క్లెయిమ్ చేయబడుతోంది. దీని కారణంగా ఫోన్ కలర్ వేరియంట్‌లు కూడా అందుబాటులోకి వచ్చాయి. ఫోన్ నాలుగు కలర్ వేరియంట్‌లలో కనిపించింది. దీని పూర్తి వివరాలు తెలుసుకుందాం.లాంచ్‌కు ఎక్కువ సమయం మిగిలి ఉన్నట్లు కనిపించడం లేదు. ఫోన్‌పై పుకార్లు జోరందుకున్నాయి. ఫోన్ రెండర్‌లు లీక్ అయినట్లు ఆండ్రాయిడ్ హెడ్‌లైన్స్ పేర్కొంది. ఫోన్ డిజైన్, దాని కలర్ వేరియంట్‌లు కూడా వీటిలో స్పష్టంగా కనిపిస్తాయి. నివేదిక ప్రకారం ఫోన్ బ్లూ, గ్రాఫైట్, గ్రీన్, ఎల్లో కలర్స్‌లో లాంచ్ కానుంది.ఫోన్‌కు సంబంధించిన లీక్ అయిన రెండర్‌లను చూస్తే.. ఇది వలె అదే డిజైన్‌ను కలిగి ఉందని చెప్పవచ్చు. అది ఫోన్ వెనుక ప్యానెల్ డిజైన్ కావచ్చు, కెమెరా మాడ్యూల్ కావచ్చు లేదా పంచ్ హోల్ డిస్‌ప్లే కావచ్చు. అయితే, ఫ్రేమ్‌లో కొన్ని మార్పులు కనిపిస్తాయి. కొత్త ఫోన్‌లో ఫ్లాట్ డిజైన్ చూడవచ్చు.స్పెసిఫికేషన్ల గురించి మాట్లాడితే ఫోన్ 6.7 అంగుళాల ప్లస్ డిస్‌ప్లేతో రావచ్చు. ఇది 120 రిఫ్రెష్ రేట్, 1900 %అంం% పీక్ బ్రైట్నెస్ కలిగి ఉంటుంది. దానిపై గొరిల్లా గ్లాస్ విక్టస్ం ప్రొటెక్షన్ చూడవచ్చు. ఈ ఫోన్ కంపెనీ తాజా ప్రాసెసర్ 2400 తేలికపాటి వెర్షన్‌తో రావచ్చు. ఇది వెనుకవైపు 50 మెగాపిక్సెల్ మెయిన్ కెమెరాను కలిగి ఉండవచ్చు. దానితో పాటు 12-మెగాపిక్సెల్ అల్ట్రావైడ్ లెన్స్, 8 మెగాపిక్సెల్ టెలిఫోటో లెన్స్ ఉంటాయి. 3%శ% జూమ్ సామర్థ్యాన్ని టెలిఫోటో లెన్స్‌లో చూడవచ్చు. అలానే ఇందులో 25 వాట్ల వైర్డు ఫాస్ట్ ఛార్జింగ్, 15 వాట్ల వైర్‌లెస్ ఛార్జింగ్ ఫోన్‌లో చూడవచ్చు.

## మురళి మోహన్ కు షాక్
## జయభేరికి నోటీసులు ఇచ్చిన హైడ్రా




హైదరాబాద్ లోని ప్రభుత్వ భూములు, పార్కులు, చెరువులు కబ్జాకు గురికాకుండా ఉండడానికి తెలంగాణ ప్రభుత్వం హైడ్రా ఏర్పాటు చేసింది. అనుకున్నట్లుగానే హైడ్రా హైదరాబాద్ లోని అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తోంది.చెరువులను అక్రమించి కట్టిన కట్టడాలను కూల్చేస్తోంది. ఆక్రమణదారులు ఎవరైనా డొంట్ కేర్ అంటూ.. ముందుకెళ్తోంది. ఇప్పటికే 18 ఎకరాల భూమిని అక్రమార్కుల చెర నుంచి విడిపించింది.మాదాపూర్ లో తుమ్మిడికుంట చెరువు అక్రమించి కట్టిన ఎన్ కన్వెషన్ కొద్ది రోజుల క్రితం హైడ్రో కూల్చివేసింది. అలాగే దుర్గంచెరువు బఫర్ జోన్, ఎఫ్ టీఎల్ లో ఉన్న నిర్మాణాలకు నోటీసులు ఇచ్చింది. దీంతో హైడ్రాపై ప్రశంసలు కురుస్తున్నాయి. హైడ్రా ఇలానే ముందుకెళ్తే హైదరాబాద్ ను వరదల నుంచి కాపాడుకొవచ్చని నెటిజన్లు సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు.తాజాగా హైడ్రా సిని నటుడు, నిర్మాత, మురళి మోహన్ కు చెందిన జయభేరి షాకిచ్చింది. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లోని రంగళాల్ కుంట చెరువు ఎఫ్ టి ఎల్ మరియు బఫర్ లో నిర్మించిన నిర్మాణాలను తొలగించాలని నోటీసులు జారీ చేసింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్ భాగీరథమ్మ చెరువును పరిశీలించారు. నోటీసులపై జయభేరీ సంస్థ ఇంకా స్పందించలేదు. అయితే చాలా మంది అక్రమార్కులు చెరువులు కుంటలు కబ్జా చేశారు.ఆ తర్వాత జీహెచ్ఎంసీ, ఇరిగేషన్ అధికారులుక లంచాలు ఇచ్చి నిర్మాణాలకు అనుమతి తీసుకున్నారు. నిర్మాలు చేపట్టారు. ఇప్పుడు వారికి నోటీసులు ఇస్తే కోర్టు వెళ్తున్నారు. తమకు అధికారులే ఇళ్లు కట్టుకోవడానికి పర్మిషన్.

# పాకిస్తాన్ పంట పండింది..
# భారీగా పెట్రోలియం నిక్షేపాలు గుర్తింపు..

ఆర్థిక సంక్షోభంతో బాధపడుతున్న దాయాది దేశం పాకిస్తాన్ భారీ జాక్‌పాట్ కొట్టింది. పాక్ పంట పండింది. పాకిస్తాన్ ప్రాదేశిక జలాల్లో భారీగా పెట్రోలియం, సహజవాయువు నిక్షేపాలను గుర్తించారు.వీటి ద్వారా పాక్ తన తలరాతను మార్చుకునే అవకాశం ఏర్పడింది. చమురు, గ్యాస్ నిల్వలను కనుగొనేందుకు స్నేహపూర్వక దేశం సహకారంతో మూడేళ్లు సర్వే చేశామని డాన్ న్యూస్ టీవీకి శు క్రవారం సీనియర్ భద్రతా అధికారి చెప్పారు. నివేదికల ప్రకారం.. ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద చమురు, సహజవాయువు నిక్షేపాలు ఉన్నట్లు తెలుస్తోంది.పెట్రోలియం, సమజవాయు నిక్షేపాలను గుర్తించేందుకు జియోగ్రాఫిక్ సర్వేకి పాకిస్తాన్ అనుమతించింది, పాక్ జలాల్లో విస్తారంగా ఉన్న నిల్వల గురించి సంబంధిత అధికారులు పాక్ ప్రభుత్వానికి తెలిపారు. "బ్లూ వాటర్ ఎకానమీ"గా పిలిచే ఈ నిక్షేపాల ద్వారా ప్రయోజనం పొందేందుకు అణ్వేషణ, బిడ్డింగ్ ప్రతిపాదన కోసం సమీక్ష నిర్వహిస్తున్నామని, వీటిని వెలికితీయడానికి చాలా ఏళ్లు పట్టొచ్చని, బావులు తవ్వడం, చమురు, సహజవాయువుని వెలికి తీసే ప్రక్రియ దీర్ఘకాలి ప్రయత్నం కావచ్చని, దీనికి మరిన్ని పెట్టుబడులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి అవసరమని సదరు అధికారి వెల్లడించారు.తెలుగు ఇండియన్ ఐడల్ 3 కంటెస్టెంట్స్ కు పవన్ కల్యాణ్ ప్రశంసలు ఆయిల్ అండ్ గ్యాస్



రెగ్యులేటరీ అథారిటీ(ఓగ్రా) మాజీ అధికారి మహ్మద్ ఆరిఫ్ మాట్లాడుతూ.. నిల్వలు ఆశాజనకంగా ఉన్నప్పటికీ, అంచనాలను అందుకుంటాయనే గ్యారెంటీ ఇప్పుడు లేదని చెప్పారు. అణ్వేషణకి 5 బిలియన్ డాలర్ల గణనీయమైన పెట్టుబడి అవసమరి, నిల్వలను వెలికి తీసేందుకు ఐదేళ్లు పట్టొచ్చని వివరించారు. నిల్వల పరిణామం, ఉత్పత్తి యొక్క పునరుద్ధరణ రేటు పాకిస్తాన్ ఇంధన అవసరాలను తీర్చగలవో లేదో నిర్ణయిస్తాయని చెప్పారు. గ్యాస్ నిల్వలు కనుగొనబడితే, ఎల్ఎన్‌పీ దిగుమతుల్ని భర్తీ చేయవచ్చు. చమురు నిల్వలు పాక్ ఇతర దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించొచ్చని చెప్పారు. అయితే, నిల్వలను సరిగా విశ్లేషించి, అన్వేషన ప్రారంభించే వరకు ప్రస్తుత ఉత్సాహం చాలా వరకు ఊహాజనితమే అని ఆరిఫ్ హెచ్చరించారు.పాకిస్తాన్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న క్రమంలో ఈ ఆవిష్కరణ వెలుగులోకి వచ్చింది. 2022 భారీ వరదలు, వర్షాల తర్వాత పాకిస్తాన్ క్రమక్రమంగా ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంది. 2024లో కేవలం 1.7 శాతం వృద్ధి కలిగి ఉంటుందని ఆర్థిక సంస్థలు అంచనా వేశాయి. 2023 నాటికి మొత్తం విదేశీ రుణాలు 126 బిలియన్ డాలర్లకు పైగా ఉండటంతో దేశం అప్పుల పాలైంది. అధిక ద్రవ్యోల్బణం, క్షీణిస్తున్న విదేశీ నిల్వలు, పెరుగుతున్న ఆర్థిక ఒత్తిళ్లు పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థను బలహీనపరిచాయి.

# చరిత్ర సృష్టించిన ఓలీపోప్ 147 ఏళ్ల
# టెస్టు క్రికెట్ చరిత్రలో ఒకే ఒక్కడు సచిన్ వల్ల కాలేదు

ఇంగ్లాండ్ స్టార్ ఆటగాడు ఓలీపోప్ అరుదైన ఘనత సాధించాడు. శ్రీలంకతో ఓవల్ వేదికగా జరుగుతున్న మూడో టెస్టు మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో ఈ ఘనత అందుకున్నాడు.ఇంగ్లాండ్ రెగ్యులర్ టెస్టు కెప్టెన్ బెన్‌స్టోక్స్ గాయపడడంతో ఈ మ్యాచ్‌కు అతడి స్థానంలో ఓలీపోప్ నాయకత్వ బాధ్యతలను అందుకున్నాడు. శతకంతో చెలరేగాడు. దీంతో ఇంగ్లాండ్ తొలి రోజు ఆట ముగిసే సమయానికి 3 వికెట్ల నష్టానికి 221 పరుగులు చేసింది. ఓలీపోప్ (103), హ్యారీ బ్రూక్ (8) క్రీజులో ఉన్నారు.ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన శ్రీలంక ఫీల్డింగ్ ఎంచుకుంది. దీంతో ఇంగ్లాండ్ తొలుత బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనర్ డేనియల్ లారెన్స్ (5) తక్కువ స్కోరుకే పెవిలియన్‌కు చేరుకున్నాడు. వన్‌డౌన్‌లో వచ్చిన ఓలీపోప్ మరో ఓపెనర్ బెన్ డకెట్ (79 బంతుల్లో 86 పరుగులు)తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. వీరిద్దరు పోటాపోటీగా బౌండరీలు బాదుతూ లంక బౌలర్లపై విరుచుకుపడ్డారు. ముఖ్యంగా బెన్‌డకెట్ చూడముచ్చటి షాట్లు ఆడుతూ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.మీ క్రియేటివిటీకి హ్యాట్సాఫ్.. రోహిత్ శర్మకు టీ20 ప్రపంచకప్ అందజేస్తున్న గణపతి.శతకం దిశగా దూసుకువెలుతున్న బెన్‌డకెట్‌ను మిలన్ రత్నాయక్ ఔట్ చేయడంతో 140 పరుగల వద్ద ఇంగ్లాండ్ రెండో వికెట్ కోల్పోయింది. బెన్‌డకెట్-ఓలీపోప్ జోడీ 95 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. రూట్ (13) విఫలమైనా కూడా హ్యారీ బ్రూక్‌తో కలిసి పోప్ మరో వికెట్ పడకుండా రోజును ముగించాడు. ఈ క్రమంలో పోప్ 102 బంతుల్లో శతకాన్ని అందుకున్నాడు. టెస్టుల్లో ఇది అతడికి ఇది ఏడో సెంచరీ.ఈ క్రమంలో పోప్ ఓ




అరుదైన రికార్డును అందుకున్నాడు. పోప్ సాధించిన ఈ ఏడు శతకాలు కూడా వేర్వేరు జట్లపై సాధించడం విశేషం. రోహిత్ శర్మకు టీ20 ప్రపంచకప్ అందజేస్తున్న గణపతి.శ్రీలంకతో ఓవల్ వేదికగా జరుగుతున్న మూడో టెస్టు మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో ఈ ఘనత అందుకున్నాడు.శతకం దిశగా దూసుకువెలుతున్న 147 టెస్టు క్రికెట్ చరిత్రలో ఇలా ఓ ఆటగాడు తన మొదటి ఏడు సెంచరీలను ఏడు వేరువేరు ప్రత్యర్థులపై సాధించడం ఇదే తొలిసారి.బంగ్లాదేశ్‌తో సిరీస్‌కు ముందు.. జిమ్‌లో రోహిత్ శర్మ.. ఫోటోలు వైరల్.దక్షిణాఫ్రికా పై తొలి టెస్టు సెంచరీ చేసిన పోప్.. ఆ తరువాత న్యూజిలాండ్, పాకిస్తాన్, ఐర్లాండ్, భారత్, వెస్టిండీస్.

# మరోసారి గొప్పమనసు చాటుకున్న రియల్ హీరో
# సోనూసూద్.. తెలుగు రాష్ట్రాలకు భారీ విరాళం



తెలుగు రాష్ట్రాలు వరదలతో అతలాకుతలం అవుతుంది. భారీ వర్షాలతో జనజీవనం స్తంభించిపోయింది. వరదల ప్రభావంతో ప్రజలు తినడానికి తిండి లేక..తాగేందుకు గుక్కెడు నీళ్లు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు.ఇలాంటి తరుణంలో తాము ఉన్నామంటూ సినీ సెలబ్రిటీలు వరద బాధితులకు అండగా ఉంటున్నారు. ఇప్పటికే సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు భారీగా విరాళాలు ప్రకటించారు. తాజాగా సినీ నటుడు సోనూ సూద్ తెలుగు రాష్ట్రాలకు రూ.5కోట్లు విరాళం ప్రకటించారు.తెలుగు రాష్ట్రాలకు సోనూసూద్ భారీ విరాళం కష్టంలో ఉన్నవారికి నేనున్నా అంటూ భరోసా ఇచ్చే వ్యక్తులలో సినీనటుడు సోనూసూద్ ఒకరు. కరోనా సమయంలో సోనూసూద్ చేసిన సేవలు ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలిచాయి. అంతేకాదు సోనూసూద్ సేవలు ఎంతోమంది జీవితాలను తారుమారు చేసిన సంగతి తెలిసిందే. సోనూసూద్ చేసిన సేవా కార్యక్రమాలకు యావత్ భారతదేశం అంతా శభాష్ అంటూ పొగడ్తలతో ముంచెత్తింది. కోట్లాది రూపాయలు ప్రజలకు విరాళంగా ఇచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా తెలుగు రాష్ట్రాల్లో వరద బీభత్సంపై స్పందించారు. తెలుగు రాష్ట్రాలకు భారీ విరాళం ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రానికి రూ.2.5 కోట్లు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ.2.5కోట్లు మొత్తం రూ.5కోట్లు విరాళంగా ప్రకటించారు.తాత్కాలిక షెల్టర్లను ఏర్పాటు చేసిన సోనూసూద్ వరదలతో తెలుగు రాష్ట్రాల ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూసి సోనూసూద్ చలించిపోయారు. ఈ క్రమంలో వరద బాధితులకు ఆహారం, తాగు నీరు, మెడికల్ కిట్స్ అందించిన సంగతి తెలిసిందే. అంతేకాదు నివాసం కోల్పోయిన వారికి తాత్కాలిక షెల్టర్లు సైతం ఏర్పాటు చేశారు. ఈ మేరకు సోనూసూద్ ఛారిటీ ఫౌండేషన్‌కు సంబంధించిన బృందం వరద ప్రభావిత ప్రాంతాలకు చేరుకుని సేవలు అందిస్తున్నాయి. సాయం కావాలంటే తనను సంప్రదించాలని సోనూసూద్ ఒక వీడియోను సైతం విడుదల చేసిన సంగతి తెలిసిదే. ఈ వరద ప్రభావిత ప్రాంతాల్లో తమ బృందం అవిశ్రాంతంగా పని చేస్తోందని చెప్పుకొచ్చారు. ఈ విపత్కర సమయంలో ఇరు రాష్ట్రాల సీఎంలు, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది అద్భుతంగా పనిచేస్తోందని సోనూ సూద్ కొనియాడారు. వరదల కారణంగా చాలామంది జీవనోపాధి కోల్పోయారని... ఈ క్లిష్ట సమయంలో తమ వంతుగా ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. సాయం కోసం supportus@soodcharityfoundation.orgను సంప్రదించాలని సోనూసూద్ కోరిన సంగతితెలిసిందే. సూచించారు.సోనూసూద్‌కు థ్యాంక్స్ చెప్పిన పవన్ కల్యాణ్ ఇదిలా ఉంటే ఆంధ్రప్రదేశ్‌లో వరద బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అండగా, తన స్వచ్ఛంద సంస్థ ద్వారా బృందాలను పంపించి ఆహారం, మెడిసిన్ అందించేందుకు ముందుకొచ్చిన సోనూసూద్‌ను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. కష్టకాలంలో ప్రజలకు అండగా, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సహాయ కార్యక్రమాలకు మీ తోడ్పాటు బలాన్నిస్తుంది అని కొనియాడారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పోస్టుకు నటుడు సోనూసూద్ స్పందించారు. ఆంధ్ర, తెలంగాణ ప్రజలు తన కుటుంబ సభ్యులని.. రెండు తెలుగు రాష్ట్రాలు తనకో రెండో ఇల్లని సోనూసూద్ వెల్లడించారు. వరద బాధితుల జీవితాలను సాధారణ స్థితికి తీసుకురావడం కోసం పవన్ కల్యాణ్ సారథ్యంలో పనిచేసేందుకు తాను సంసిద్ధమని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున చేస్తున్న సాయానికి సోనూసూద్ కృతజ్ఞతలు తెలియజేసిన సంగతి తెలిసిందే.

# వీటిని రోజూ తింటే.. మార్పు మీ ఊహకు కూడా అందదు..

ఈ ఫొటోలో కనిపిస్తున్న బొబ్బర్లు అంటారు. మనలో చాలా మందికి వీటి గురించి తెలిసే ఉంటుంది. సాయంత్రం పూట స్నాక్స్‌లాగా వీటిని తీసుకుంటుంటారు. బొబ్బర్లను ప్రతీ రోజూ క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.ఇందులోని ఎన్నో మంచి గుణాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇంతకీ బొబ్బర్లు తింటే ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.బొబ్బర్లలో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. శరీరంలో వైరస్ వ్యాప్తి చెందకుండా హానికర ట్యాక్సిన్లను నివారించడంలో బొబ్బర్లు ఉపయోగపడతాయి. పోషకాహార లోపం సమస్యను దూరం చేయడంలో బొబ్బర్లు కీలక పాత్ర పోషిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ప్రతీరోజూ కొన్ని బొబ్బర్లను తీసుకోవాలని సూచిస్తున్నారు.బరువు తగ్గాలనుకుంటున్నారా.? అయితే సాయంత్రం ఆయిల్‌తో చేసిన స్నాక్స్ బదులుగా బొబ్బర్లు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇందులో క్యాలరీలతోపాటు కొవ్వులు కూడా తక్కువగా ఉంటాయి. అలాగే ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది బరువు తగ్గడంలో కీలక పాత్ర పోషిస్తుంది.ఇక బొబ్బర్లలో ఉండే ఫైబర్ కంటెంట్ కారణంగా జీర్ణ సంబంధిత సమస్యలు దరిచేరవు. ముఖ్యంగా మలబద్ధకంతో బాధపడేవారికి ఇవి ఎంతగానో ఉపయోగపడుతాయి.మధుమేహంతో బాధపడేవారికి కూడా ఇవి బెస్ట్ ఆప్షన్‌గా చెప్పొచ్చు. ఇందులోని లో-గ్లైసిమిక్ ఇండెక్స్ చాలా



ఆరోగ్యకరం. ఇవి బ్లడ్ షుగర్ స్థాయిలను అదుపులో ఉంచడంలో సహాయపడుతాయి.రక్తంలో కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించడంలో బొబ్బర్లు కీలకపాత్ర పోషిస్తాయని నిపుణులు చెబుతున్నారు. అలాగే ఇందులోని మెగ్నీషియం, పొటాషియం గుండె సంబంధిత సమస్యలను దూరం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది.బొబ్బర్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చర్మ ఆరోగ్యం కూడా మెరుగవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇందులోని ప్రోటీన్ కంటెంట్ చర్మ రంధ్రాలు తెరుచుకొనేలా చేస్తుంది.

SPHOORTI PATRIKA (Telugu Daily) | PRGI Reg. No. APTEL/26/A0542 | Publisher, Printer & Editor: NarasaNaidu Boya | Printed at: Rajeswari Printers, Kurnool |
Place of Publication: Kurnool, Andhra Pradesh | Cell: 8179446036, 7794947413 | Email: sphoortipatrika@gmail.com | Website: www.sphoortipatrika.com